సంచిక 14
Dekalb కౌంటి స్కూల్ డిస్ట్రిక్ట్ కుటుంబానికి శుభాకాంక్షలు,

మీకు ఒక గొప్ప వారం కలిగినదని నేను ఆశిస్తున్నాను. ముఖాముఖికి తిరిగి రావడానికి మేము సిద్ధమౌతూ ప్రతి ఒక్కరికీ వారి ప్రతిపుష్టికి ధన్యవాదాలు. డిస్ట్రిక్ట్ Georgia ప్రజా ఆరోగ్య శాఖ, Georgia విద్యా శాఖ, DeKalb కౌంటీ ఆరోగ్య బోర్డుల సూచనలను పాటిస్తున్నది. DeKalb కౌంటీ ఆరోగ్య బోర్డు నుండి వచ్చిన 100,000 DeKalb కౌంటి నివాసితుల 14-రోజుల సగటుపైని డేటా సరళి ఫలితంగా, డిస్ట్రిక్ట్ ను వీలైనప్పుడు ముఖాముఖి ప్రణాళికగల దశ II కు తీసుకువెళ్లడానికి మేము సిద్ధమౌతున్నాము. (ప్రత్యాదేశము: Georgia ప్రజా ఆరోగ్య శాఖ సంఖ్యను నివేదిస్తుంది మరియు క్రొత్త సమాచారం అందినప్పుడు డాటాను నవీకరిస్తుంది).

ఈనాటికి, సగటు 103. సగటును ప్రతిరోజూ పర్యవేక్షించటం కొనసాగుతుంది ఎందుకంటే మాకు అందుబాటులో ఉన్న సైన్స్ మరియు డేటా ద్వారా మార్గనిర్దేశం చేయబడడాన్ని మేము ఎంచుకున్నాము. DCSD COVID-19 పునఃప్రారంభించే టాస్క్ ఫోర్స్ పోకడలను పర్యవేక్షించటం కొనసాగిస్తుంది మరియు అందరు విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది యొక్క భద్రత మరియు శ్రేయస్సును నిర్ధారించడానికి అవసరమైతే సర్దుబాట్లు చేస్తుంది.

మన చివరి సంపర్కం అనంతరం, మేము DCSD టీచర్ మరియు పేరెంట్ సలహా బృందాలను మరియు అనేక ప్రధానోపాధ్యాయులను వారి ప్రతిపుష్టి కొరకు కలిసాము. ముఖాముఖి బోధనకు తిరిగి రావడానికి సంబంధించి వారి విభిన్న భావాలను పంచుకున్న సంబంధిత తల్లిదండ్రులు మరియు కమ్యూనిటీ వాటాదారుల గురించి డిస్ట్రిక్ట్ కు తెలుసు. పాఠశాలలను వెంటనే తిరిగి ప్రారంభించాలని కోరుకునే తల్లిదండ్రులు ఉన్నారని మేము గుర్తించినప్పటికీ, దశలవారీ విధానం ద్వారా సురక్షితంగా తిరిగి తెరవడానికి అన్ని కమ్యూనిటీ వాటాదారుల ఆందోళనలను సమతుల్యం చేసుకోవాలని గుర్తుంచుకోవడం అత్యవసరం.

DCSD COVID-19 థింక్ ట్యాంక్ ప్రతిరోజూ కలుస్తుంది మరియు మా తరగతి గదులు, సౌకర్యాలు మరియు బస్సులు సురక్షితంగా ఉన్నాయని మరియు అన్ని DCSD వాటాదారులకు మావద్ద ఆరోగ్యకరమైన వాతావరణాలు కలవని నిర్ధారించడానికి ఏవి అవసరమో వాటిని అంచనా వేస్తూనే ఉంటుంది. కొనసాగుతున్న మహమ్మారి సమయంలో మా విద్యార్థులు, విద్యావేత్తలు మరియు సిబ్బంది భద్రతను పరిరక్షించడం డిస్ట్రిక్ట్ యొక్క ప్రధమ ప్రాధాన్యత.

సిబ్బంది
అక్టోబర్ 19న, DCSD పునఃప్రారంభ COVID-19 టాస్క్‌ఫోర్స్ మా కాలక్రమానికి సంబంధించి DeKalb కౌంటీ విద్యా బోర్డుకు నవీకరించబడిన ప్రణాళికను అందిస్తుంది. తల్లిదండ్రులు, విద్యావేత్తలు మరియు ఇతర కమ్యూనిటీ వాటాదారుల ప్రతిపుష్టి ఆధారంగా మేము మా ముఖాముఖి బోధన ప్రణాళికను మెరుగుపరుస్తూనే ఉన్నాము.

విద్యార్థులు

గత వారం నవీకరణలో చర్చించినట్లుగా, విద్యార్థులు దశ III కి వెళ్ళే ముందు దశ II లో దూరపు/రిమోట్ వాతావరణంలో నేర్చుకోవడం కొనసాగిస్తారు. దశ III లో, తల్లిదండ్రులు/సంరక్షకులకు సంకర అభ్యాసం లేదా దూరపు/రిమోట్ అభ్యాసాలలో ఎంపిక ఉంటుంది. తల్లిదండ్రులు/సంరక్షకులు ప్రతి బిడ్డకు తమకు నచ్చిన ఎంపికను ఎంచుకునే విధంగా అక్టోబర్ 9 న తిరిగి వచ్చుటకు మారిన ఇచ్ఛ ఫారం పంపిణీ చేయబడింది. స్థానిక పాఠశాలలు విద్యార్థులను చిన్న సమూహాలుగా నిర్వహించడానికి హైబ్రిడ్ అభ్యాస సమయంలో తరగతి గదులలో సామాజిక దూర అవసరాలను నిర్వహించడానికి మరియు మూడవ దశ ప్రారంభమైనప్పుడు ఇంట్లో వాస్తవంగా నేర్చుకోవడం కొనసాగించే విద్యార్థుల కోసం ప్రణాళికలు వేయడానికి ప్రతిస్పందనలు అనుమతిస్తాయి.

లింక్: https://dekalb.co1.qualtrics.com/jfe/form/SV_cO7CQFP10BWfwuF

పరిశీలన కోసం అభ్యాస నమూనాలు క్రింది విధంగా ఉన్నాయి:

సంకర అభ్యాస నమూనా (ముఖాముఖీ మరియు దూరపు/రిమోట్ అభ్యసపు కలయిక):

సంకర అభ్యాస నమూనా తమ పిల్లలను దూరపు/రిమోట్ అభ్యాసంతో మిళితమైన ముఖాముఖిగా పాఠశాల వాతావరణపు అభ్యాసంలోకి తిరిగి తీసుకురావడానికి సౌకర్యంగా అనిపించే కుటుంబాల కోసం రూపొందించబడింది. విద్యార్థులకు తమ ఉపాధ్యాయులతో మరియు తోటి విద్యార్థులతో సురక్షితంగా స్వయంగా సంప్రదించే అవకాశం కలుగుతుంది. కుటుంబాలు ఒక తిరిగి వచ్చుటకు మారిన ఇచ్ఛ ఫారాన్ని నింపడం ద్వారా ఎప్పుడైనా దూరపు/రిమోట్ అధ్యయన నమూనాను ఎంచుకోవచ్చు

విద్యార్థులు మరియు సిబ్బంది ముఖానికి ముఖ కవచాలు లేదా మాస్కులు ధరించాలి. మరియు, విద్యార్థులు వారికి డిస్ట్రిక్ట్ ఇచ్చిన లేదా స్వంత ఎలెక్ట్రానిక్ ఉపకరణాలను స్కూల్ కు తేవలిసి ఉంటుంది.

దూరపు/రిమోట్ అధ్యయన నమూనా:

దూరపు/రిమోట్ అధ్యయన నమూనా ముఖాముఖి పద్ధతిలో తమ పిల్లలు ఈ సమయంలో పాఠశాలకు తిరిగి రావడం సౌకర్యంగా అనిపించని కుటుంబాలకోసం తయారు చేయబడింది. విద్యార్థులు ఇంటినుండి పాఠశాల ఇచ్చు ఒక వర్చువల్ పద్ధతిలో అభ్యాసం కొనసాగిస్తారు. కుటుంబాలకు ప్రతి 4,5-వారం గణన విరామంలో, స్థానిక పాఠశాలలో ఒక తిరిగి వచ్చుటకు మారిన ఇచ్ఛ ఫారాన్ని నింపడం ద్వారా ప్రస్తుత స్వయంగా హాజరయ్యే అభ్యాస నమూనాకు తిరిగి వచ్చే అవకాశం ఉంటుంది.

అన్ని కుటుంబాలు అక్టోబర్ 23, 2020 లోగా తిరిగి రావడానికి ఇచ్ఛ ఫారాన్ని పూర్తి చేయడానికి ప్రోత్సహించబడతాయి. ఫారాన్ని పూర్తి చేసేముందు, దయచేసి మీ బిడ్డ

విద్యార్థి గుర్తింపు సంఖ్యను పొందండి(భోజనం సంఖ్య లేదా క్రోమ్ బుక్ లాగ్ ఇన్ సంఖ్య). మీ బిడ్డయొక్క విద్యార్థి గుర్తింపు సంఖ్య మీ వద్ద లేకపోతే, పేరెంట్ పోర్టల్ ను సందర్శించి, మీ బిడ్డ ఇటీవలి పురోగతి నివేదికను పరిశీలించండి లేదా మీ బిడ్డయొక్క టీచర్ ను సంప్రదించండి.

మా విద్యావేత్తలను మరియు వారి కుటుంబాలను మా పునఃప్రారంభ ప్రణాళిక యొక్క తరువాతి దశలకు సిద్ధం చేయడమే అత్యంత ప్రధానం. ఈ వార్తాలేఖ, మా DCSD వెబ్ పేజీ, పాఠశాల వెబ్ సైట్లు, స్కూల్ మెసెంజర్ మరియు సోషల్ మీడియా అవుట్‌లెట్స్ (ఫేస్‌బుక్, ట్విట్టర్ మరియు ఇన్‌స్టాగ్రామ్) ద్వారా పునఃప్రారంభ ప్రణాళికకు సంబంధించిన నవీకరణలను మీరు క్రమం తప్పకుండా ఆశించడం కొనసాగించవచ్చు.

క్షేత్రంలో

క్షేత్ర సందర్శన కోసం ప్రాంతం I పర్యవేక్షకురాలు, Ms. Melanie Pearch తో చేరడం నాకు చాలా ఆనందంగా ఉంది. ప్రాంత పర్యవేక్షకురాలు Pearch మరియు నేను Ashford Park ఎలిమెంటరీ, Doraville United ఎలిమెంటరీ, మరియు Chamblee హై స్కూల్ ను సందర్శించాము. బ్ల్యూ రిబ్బన్ స్కూళ్ళుగా ఉన్నందుకు Kittredge Magnet ES మరియు Austin ES కు శుభాకాంక్షలు. Cross Keys విద్యార్థుల పెరుగుదలను పొందింది మరియు ఈ సమూహంలోని చాలా మంది ప్రముఖ ప్రధానోపాధ్యాయులు వారి పాఠశాలలకు కట్టుబడి ఉన్నారని చూడటం కూడా చాలా అద్భుతంగా ఉంది. Sequoyah మిడిల్ నుండి ప్రధానోపాధ్యాయులు Cedric Anthony చెప్పినట్లుగా, "చెట్లు పెరగడానికి మేము విత్తనాలను నాటాము, అవి ఇచ్చే నీడలో మనం ఎప్పుడూ కూర్చోలేకపోవచ్చు."

నన్ను సంప్రదించడానికి మరియు ప్రశ్నలు అడగడానికి లేదా మీ విలువైన ప్రతిపుష్టిని పంచుకోవడానికి సమయాన్ని వెచ్చించే అనేక కుటుంబాలకు ధన్యవాదాలు. ప్రతి ఒక్కరూ ప్రతిస్పందనను అందుకునేలా చూసే ప్రయత్నంలో, దయచేసి మీ ప్రశ్నలను మరియు ప్రతిపుష్టిని మీ ప్రాంతీయ పర్యవేక్షకులు మరియు ప్రధానోపాధ్యాయులకు పంపండి. మా చాలా DCSD కుటుంబాలకు ఇది అత్యధిక ఒత్తిడితో కూడిన సమయం అని నాకు తెలుసు. మేము అభివృద్ధి చెందుతున్న మా విద్యా సంవత్సరాన్ని నావిగేట్ చేస్తున్నప్పుడు, మా విద్యావేత్తల భద్రత మరియు విద్యా ఉత్కృష్టత పట్ల నా అచంచలమైన నిబద్ధతను నొక్కి చెప్పాలనుకుంటున్నాను.

మీ #1 చీర్ లీడర్,

Cheryl Watson-Harris